# సత్యవాక్కు

**THE WORD OF TRUTH**

క్రైస్తవ మాసపత్రిక

## గమనిక

క్రైస్తవ కీర్తన పుస్తకము తిరిగి ముద్రించబడి మావద్ద దొరుకుచున్నది. కొన్ని క్రొత్త కీర్తనలు చేర్చబడి అందముగా ప్లాస్టిక్ అట్టతో బైండింగ్ చేయబడినది. పుస్తకము ఖరీదు రూ. 6/– మాత్రమే. ఆర్డినరీ పోస్టేజీ 0-50 పైసలు అదనం. రిజిష్టర్ పోస్టులో కావలసినవారు ఇంకో రూ. 5/– పంపించాలి. కీర్తన పుస్తకములు V.P.Pలో పంపబడవు. వలయువారు ఈ దిగువ చిరునామాకు M.O. ముందుగా పంపి పొందండి:

**SATYA VANI**
*P.O. Box 80, KAKINADA*
A. P. 533 001

రాజన్ ఎలక్ట్రిక్ ప్రెస్, కాకినాడ.

# సత్యవాక్కు

**THE WORD OF TRUTH**

**P.O. Box 80, KAKINADA, A.P. 533 001**

**Editor :**
**J. C. CHOATE**

**Managing Editor :**
**JOSHUA GOOTAM**

**Pleading for Restoration of First Century Christianity**

సంచిక 12 | జూలై 1987 | సంపుటి 7

## సంపాదకీయము

## మనమేమి చేయవలెనని దేవుడు కోరుచున్నాడో ఎట్లు తెలుసుకొనగలము?

***(How may we know What God wants us to do?)***

ఈ లోకమందు అనేక మతములు గలవు. నేడు క్రైస్తవ విశ్వాసులలో గూడ విరుద్ధమైన అనేక విషయములు బోధింపబడుచున్నవి. కాబట్టి తనను సృజించిన వానిని సంతోషపెట్టి, ఆయనయందు విశ్వాసముంచి ఆయనకు లోబడవలెనన్న ఏమి చేయవలెనో తెలియని అయోమయ స్థితిలో నేటి సామాన్య మానవుడున్నాడు.

అందువలన మనము బైబిలును చదువునపుడు అనేక విషయములను దృష్టినందుంచుకొనవలెను.

1) పాత, క్రొత్త నిబంధనలుగా బైబిలు విభజింపబడినదని మనము గమనింపవలసి యున్నది. మొదటి నిబంధన పాతదైనందున దేవుడు సరిపడు క్రొత్త నిబంధనను అనుగ్రహించెను. హెబ్రీ గ్రంథ

కర్త యిట్లు వ్రాయుచున్నాడు: "ఆ రెండవదానిని స్థిరపరచుటకు మొదటిదానిని కొట్టివేయుచున్నాడు" (హెబ్రీ 10:9). క్రొత్త నిబంధనను అనుగ్రహించుటకు మధ్యవర్తియే గాక ఆయన మరణముతో దానికి ముద్ర వేసెనని ఆ గ్రంథకర్త విపులీకరించుచున్నాడు. క్రీస్తునుగూర్చి మనమిట్లు చదువగలము: "ఈ హేతువుచేత మొదటి నిబంధన కాలములో జరిగిన అపరాధములనుండి విమోచనము కలుగుటకై ఆయన మరణము పొందినందున, పిలువబడినవారు నిత్యమైన స్వాస్థ్యమును గూర్చిన వాగ్దానమును పొందు నిమిత్తము ఆయన క్రొత్త నిబంధనకు మధ్యవర్తియై యున్నాడు. మరణశాసన మెక్కడ ఉండునో అక్కడ మరణశాసనము వ్రాసిన వాని మరణము అవశ్యము. ఆ శాసనమును వ్రాసినవాడు మరణము పొందితేనే అది చెల్లును. అది వ్రాసినవాడు జీవించుచుండగా అది ఎప్పుడైనను చెల్లునా?" (హెబ్రీ 9:15-17).

పాతనిబంధన ఎంతమాత్రము దేవుని వాక్యము కాదని దీని భావమా? ఎంత మాత్రము కాదు. అది దేవుని వాక్యమే. అయితే ఒక చట్టమువలె అది ఎంతమాత్రమును బంధించుటలేదు. ఉదాహరణకు, ఓడను నిర్మించమని దేవుడు నోవహునకు ఆజ్ఞాపించినాడు. అయితే నేడు మనలను అట్లు ఆజ్ఞాపించుటలేదు. మోషే ధర్మశాస్త్రము క్రిందనున్న ప్రజలు జంతుబలులు అర్పింపవలెనని దేవుడు ఆజ్ఞాపించినాడు గాని నేడు మనకు అట్లు ఆజ్ఞాపింప లేదు. తన ప్రజలు సబ్బాతును ఆచరింపవలెనని ఆయన ఆజ్ఞాపించినాడు. అయితే నేడు మనము సబ్బాతును ఆచరింపవలెనని ఆయన కోరుట లేదు.

ఇప్పుడు మనము ఒక క్రొత్త, మెరుగైన, నూతన నిబంధనలో నిర్దేశించిన క్రీస్తు చట్టముక్రింద నున్నాము. ఏమి చేయవలెనని ప్రభువు మనలను కోరుచున్నాడో తెలుసుకొనుటకు ఈ చట్టమును మనము అర్థము చేసికొనవలసి యున్నది.

2) రక్షింపబడుటకు ఏమి చేయవలెనని ప్రభువు మనలను కోరుచున్నాడో తెలిసికొనుటకు, రక్షింపబడినవారిని ఆయన ఏ సంఘములో చేర్చునో, ఆయనను ఎట్లు ఆరాధింపవలెనో మున్నగు విషయము లన్నియు తెలిసికొనుటకు మనము క్రొత్త నిబంధనను చదువవలెను. రక్షణను గూర్చి, సంఘమును గూర్చి, ఆరాధనను గూర్చి వివరించుచున్న లేఖనము లన్నిటిని పరిశీలించి యొక నిశ్చయమునకు వచ్చుట ఉత్తమమైన పద్ధతి. నేటి మత ప్రపంచములో జరుగుచున్న అనేక విషయములు ప్రభువు బోధ ననుసరించి లేవని మన విచక్షణ తెల్పును. దేవుని వాక్యము పరస్పర విరుద్ధమైనది కాదని జ్ఞాపకము చేసికొనుము.

నీవు ఏమి చేయవలెనని, ఎట్లుండవలెనని ప్రభువు కోరుచున్నాడో నీకు తెలియ జేయుటలో ప్రభువు వాక్యము సూక్ష్మముగాను, స్పష్టముగాను యున్నది. రక్షణ విషయములో మానవ షరతులను, ప్రత్యామ్నాయములను ప్రభువు అంగీకరింపడని జ్ఞాపకముంచుకొనవలెను.

3) ఆయన చిత్తమునకు మాత్రమే లోబడవలెనని ప్రభువు మనలను కోరుచున్నాడు. మనమట్లు చేయనిచో ఆయన మనలను రక్షింపడు. ఒకసారి మనము లోబడినచో ఆయన మనలను రక్షించి తన సంఘముతో చేర్చును (మార్కు 16:16, అ.కా. 2:47). ఆయన బోధను పురస్కరించుకొని, మనమెట్లు రక్షింపబడితిమో, క్రైస్తవులుగా మాత్రమే మనమెట్లు చేయబడితిమో, ఎట్లు క్రీస్తు సంఘ సభ్యులుగా మారితిమో లేఖనముల నుండి చూపగలవార మగుదుము.

దేవునికి లోబడకయే కొందరు తాము దేవునికి విధేయత చూపితిమని తలంచుదురు. అట్టివారు వాక్యమును పాక్షికముగానే తీసికొని, ఒక వాక్యమును మరియొక వాక్యమునకు వ్యతిరేకముగా ఉపయోగించుచు ప్రభువు ఆజ్ఞాపించినదంతయు నెరవేర్చుటలో కృతతుల్యులు

కాలేకపోవుచున్నారు. మోసపోవుట చాలా సులభమని తెలియును. గనుక వాక్యమును పరిశీలింపుము. ప్రభువు మాటలను పదేపదే పరిశీలింపుము. నీ శక్తి మేరకు దేవుని వాక్యమును పోల్చి చూడుము. విశ్వాసమందు నిలచియుంటిరో లేదో మిమ్మును మీరు పరీక్షించుకొనుడని అపొస్తలుడైన పౌలు హెచ్చరించుచున్నాడు (2 కొరి 13:5). అపొస్తలుల కార్యముల గ్రంథములో రక్షింపబడిన వారివలె మీరును రక్షింపబడితిరేమో పరిశీలించుకొనుడి. మొదటి శతాబ్దములో పౌలు, పేతురు మున్నగువారు సభ్యులుగా నుండిన సంఘములో నీవుంటివేమో పరీక్షించుకొనుము. పరిశీలనద్వారా మాత్రమే నీవు నిలకడగా నుండగలవు.

అందరు రక్షింపబడవలెనని ప్రభువు కోరుచున్నాడు. "ఆయన, మనుష్యులందరు రక్షణ పొంది సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానము గలవారై యుండవలెనని యిచ్ఛయించుచున్నాడని" పౌలు క్రీస్తును గూర్చి చెప్పుచున్నాడు (1 తిమో 2:4). ఎవరును నశింపక అందరు మారుమనస్సు పొందవలెనని ప్రభువు కోరుచున్నాడని పేతురు వ్రాయుచున్నాడు (2 పేతు 3:9). కొర్నేలి యింటివారితో పేతురు యిట్లు చెప్పుచున్నాడు. "దేవుడు పక్షపాతి కాడని నిజముగా గ్రహించి యున్నాను, ప్రతి జనములోను ఆయనకు భయపడి నీతిగా నడచుకొనువానిని ఆయన అంగీకరించును" (అపొ.కా. 10:34, 35). యేసు క్రీస్తు తన ప్రాణమును అర్పించుటద్వారా మానవరక్షణ సాధ్యము, అని మాదిరి నొసంగెను (రోమా 5:8). లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మరణించెనని పౌలు చెప్పుచున్నాడు (1 కొరి 15:4). అది మాత్రమే గాక, ఆయన చిత్తముద్వారా ఇది అంతయు తెలియబడవలెనని తలచి ఆకాశము క్రిందనున్న సర్వసృష్టికి ఈ సువార్త ప్రకటింపబడవలెనని ఆజ్ఞాపించినాడు (మార్కు 16:15). కాబట్టి సత్యమును తెలుసుకొనుట సాధ్యమే (యోహా 8:32). సత్య

మునకు లోబడుట కూడ సాధ్యమే (1 పేతు 1:22). ప్రభువు ఆజ్ఞలను మనము అనుసరించినపుడు, క్రీస్తునందు విశ్వాసముంచి, మన పాపముల నిమిత్తము మారుమనస్సు పొంది, యేసుక్రీస్తు దేవుని కుమారుడని ఒప్పుకొని, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుదుము. అపొస్తలుల కార్యములు 2 అధ్యాయమునందున్నవారు అట్లు చేసిరో లేదో గమనింపుము. అట్టి విధముగా మనము చేసినందువలన మనలను రక్షించి సంఘమునకు కలుపుదునను వాగ్దానమును ప్రభువు మనకిచ్చుచున్నాడు. మరల కార్యముల గ్రంథము 2 అధ్యాయము చూచినచో ఆ దినమందు అనగా మొదటి శతాబ్దములో లోబడిన వారికి కూడ యిట్టి విధముగనే సంభవించినది గ్రహింతుము. ఒకసారి మనమట్లు చేసినచో ఆయనకొరకు జీవించువారముగను, ఆత్మతోను సత్యముతోను ఆయనను ఆరాధించువారముగ నుందుము (అపొ. 2:41, యోహా 4:24).

ఇపుడు ఈ విధానములో ఏమైనా కష్టముగాని అసాధ్యముగాని యున్నదా? ఖచ్చితముగా లేదని రూఢియగుచున్నది. సాధ్యమైనంత వరకు మన రక్షణ ఖచ్చితమైనదిగా నుండునట్లు జాగ్రత్తపడుదుము. మన ఆత్మల రక్షణ మనము తీసుకొను ముందు జాగ్రత్తలపై ఆధారపడి యుండును.

4) ఒకనినుండి ఏమి కోరునో అందరినుండి కూడ ప్రభువు దానిని ఆశించుచున్నాడు. ఒకరిని ఒక విధముగాను, ఇంకొకరిని మరియొక విధముగాను ఆయన రక్షించుటలేదు. అందరినీ ఏకరీతిగనే రక్షించుచున్నాడు. అందరినీ అదే సంఘముతో చేర్చుచున్నాడు. అందువలననే "నేనే మార్గమును, సత్యమును, జీవమునై యున్నాను, నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాడని," క్రీస్తు చెప్పగలిగినాడు (యోహా 14:6).

ఒకడు యొక విధముగను మరియొకడు యింకొక విధముగను రక్షింపబడుటను గూర్చి బోధించుటవలన అనేక మతశాఖలు బయలు దేరి వివిధములైన నామములను ధరించుకొని, పలు విధములుగా ఆరాధించుచున్నారు. ఆ మతశాఖలలో తప్పిదము లున్నందువలన వాటి యన్నిటియందును సత్యము లోపించినది. అది మనము గ్రహించి నూతన నిబంధనకు చేరువగా వచ్చి ప్రభువు బోధను వినినచో ఆయన ఆజ్ఞలను నెరవేర్చు వారమగుదుము. ప్రశ్నలు వేసుకొనుట వలన నీ యందును, విచారణ చేసుకొనుటవలనను భయపడకుము. మనము దాచుకొనవలసిన దేమియు లేదు. సత్యము తెలుసుకొనవలె నను కోరిక మనకు గలదు. ఇతరులు మనము ఎప్పుడు అట్టి విధముగా చేయగలమో అప్పుడు మాత్రమే ప్రభువునందు మనమందరము ఏకము చేయబడితిమనియును, ఏమి చేయవలెనని ఆయన మనలను కోరెనో అటు చేసితిమని ఖచ్చితముగా ఋజువు చేయగలము.

---

## పరిశుద్ధాత్మ
### *( The Holy Sprit )*
(గత సంచిక తరువాయి)

### పరిశుద్ధాత్మ పరిమాణములు.

పరిశుద్ధాత్మ క్రొత్త నిబంధనయందు నాలుగు పరిమాణములను గల్గినదిగా చెప్పబడెను.

1. పరిమాణములేని ఆత్మ - క్రీస్తు పొందెను.
2. పరిమాణముగల ఆత్మ - పరిశుద్ధాత్మ బాప్తిస్మము అపొస్తలులు పొందిరి.

3. చేతులుంచగా కలుగు పరిశుద్ధాత్మ పరిమాణము - బర్నబా, తిమోతి.

4. సాధారణ రీతిగా లభించు పరిశుద్ధాత్మ పరిమాణము-మనలో నివసించు ఆత్మ.

1. పరిమాణము లేకుండ క్రీస్తు పరిశుద్ధాత్మను పొందెను. "ఏలయనగా దేవుడు తాను పంపిన వానికి కొలత లేకుండ ఆత్మ ననుగ్రహించును. గనుక ఆయన దేవునిమాటలే పలుకును" (యోహాను 3:34). కొలతలేని ఆత్మ క్రీస్తుకు ఎప్పుడు వచ్చెననగా బాప్తిస్మం పొందిన ప్పుడు. "యేసు బాప్తిస్మము పొందిన వెంటనే నీళ్ళలోనుండి ఒడ్డునకు వచ్చెను. ఇదిగో ఆకాశము తెరవబడెను, దేవుని ఆత్మ పావురమువలె దిగి తన మీదికి వచ్చుట చూచెను. మరియు - ఇదిగో ఈయనే నా ప్రియ కుమారుడు, ఈయనయందు నేనానందించుచున్నానని యొక శబ్దము ఆకాశమునుండి వచ్చెను" (మత్తయి 3:16-17).

క్రీస్తుకు కొలతలేని ఆత్మ ఎందు కనుగ్రహింపబడెననగా బోధించుటకు, అద్భుతములు చేయుటకు, దేవుని కుమారుడని తెలియుటకు. "మరియు అనేకమైన యితర సూచక క్రియలను యేసు తన శిష్యులయెదుట చేసెను. అవి యీ గ్రంథమందు వ్రాయబడి యుండ లేదు గాని, యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను" (యోహాను 20:30-31).

2. పరిశుద్ధాత్మ బాప్తిస్మము (కొలతగల ఆత్మ) (అపొ.కా. 2:14). క్రొత్త నిబంధనలో ఇది రెండు సందర్భములలో మాత్రమే జరిగెను. మొదటిగా అపొస్తలులు పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందిరి (అపొ.కా. 2). దీనికి ముందుగానే వారిని సర్వసత్యములోనికి నడిపించుటకు ఆదరణకర్తను పంపించెదనని క్రీస్తు వారికి వాగ్దానము

చేసెను (యోహాను 16:13). క్రీస్తు వెళ్లుచుండెను. అయితే అపొస్తలులకు యింకను నడిపింపు అవసరమని గ్రహించి వారిని నడిపించు నిమిత్తము పరిశుద్ధాత్మను పంపించెదనని వారికి చెప్పెను. వారు పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందిన తరువాత ఇతర భాషలలో మాటలాడు శక్తి వారికి కలిగెను. కుంటివారిని బాగుచేసిరి. రోగులను స్వస్థ పరచిరి. చనిపోయినవారిని లేవదీసిరి. అద్భుతములు చేయ గలుగునటు యితరులపై వారు చేతులుంచిరి. ఇట్టి శక్తి వారు కలిగి యుండిరి.

రెండవది, కొర్నేలి యింటివారు పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందిరి. యూదులవలె అన్యజనులను కూడ దేవుడు అంగీకరించునని తెలియజేయుటకు యిది జరిగెను (అపొ.కా. 10:11). వారు దానిని పొంది అన్యభాషలలో మాటలాడుటద్వారా దానిని నిరూపించినప్పుడు "మన వలె పరిశుద్ధాత్మను పొందిన వీరు బాప్తిస్మము పొందకుండ ఎవడైనను నీళ్ళకు ఆటంకము చేయగలడా?" అని పేతురు ప్రశ్నించెను (అపొ.కా. 10:47). దీనిని గూర్చి పేతురు ఇట్లు వర్ణించెను. "నేను మాటలాడ నారంభించినప్పుడు పరిశుద్ధాత్మ మొదట మన మీదికి దిగిన ప్రకారము వారి మీదికి దిగెను" (అపొ.కా. 11 : 15). విశ్వాసులందరివలె కొర్నేలి యింటివారి మీదికి పరిశుద్ధాత్ముడు దిగెను అని పేతురు చెప్పుట లేదని గమనించుము. కాని వీరు అపొస్తలులు పొందిన రీతిగ పరిశుద్ధాత్మను పొందిరి.

అపొస్తలులు పన్నెండు మంది పరిశుద్ధాత్మను పెంతెకొస్తు అను పండుగ దినమున పొంది యుండిరి (అపొ.కా. 2:1-4). ఎందుకు అనగా

1) జ్ఞాపకము చేయుటకు (యోహాను 15:26).

2) క్రీస్తును గూర్చి సాక్ష్యం చెప్పుటకు (అపొ.కా. 2, 3 అధ్యాయములు).

3) సమస్తమును బోధించుటకు (యోహాను 14:26).

4) క్రీస్తు చెప్పిన సంగతులను జ్ఞాపకం చేయుటకు (మత్తయి 10:20; అపో.కా. 4:8).

5) సంభవింపబోవు సంగతులను తెలియపరచుటకు (యోహాను 16:13).

6) అద్భుతములు, మహాత్కార్యములు చేయుటకు (2 కొరింథి 12:12).

7) వాక్యమును భద్రపరచుటకు (1 పేతురు 1:15-21) (2 తిమోతి 3:16-19).

8) ప్రవచనము నెరవేర్చుటకు (యోవేలు 2:28-32) (అపో.కా 2:16, 21).

9) నెరవేర్పు (అపో.కా. 1:4).

3) చేతులుంచగా కలుగు పరిశుద్ధాత్మ పరిమాణము : చేయవలసిన పని ఎక్కువగుటచేతను, అపొస్తలులు కొద్దిమంది యగుటచేతను వారు పరిశుద్ధాత్మ శక్తిని ఇతరులు పొందగలుగునట్లు వారిపై చేతులుంచిరి. మొదట ఏడుగురిపై అపొస్తలులు తమ చేతులుంచిరి (అపో.కా. 6:6). ఫిలిప్పు వంటి సువార్తికులు సమరయకు వెళ్ళి అద్భుతములు చేయు శక్తిని ఇట్లు పొందగల్గిరి. దాని ద్వారా ప్రజలు సువార్తకు లోబడిరి. కాని ఫిలిప్పు ఈ శక్తిని ఇంకొకరికి ఇచ్చుటకు వీలు లేకుండెను. తరువాత అపొస్తలులైన పేతురు యోహానులు యెరూషలేము నుండి వచ్చి అద్భుతములు చేయు శక్తిని పొందగల్గునట్లు చేతులుంచిరి (అపో.కా. 8:14-17). అలాగే పౌలుకూడ చేసి యున్నాడు (అపో.కా. 19:6; 1 కొరింథి 12:4-10).

4) సాధారణ రీతిగ లభించు పరిశుద్ధాత్మ పరిమాణము :- పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందినవారు అపొస్తలులు చేతులుంచగా పరి

శుద్ధాత్మను పొందినవారు తప్ప అందరు పరిశుద్ధాత్మ వరమును సామాన్య పరిమాణములో పొందిరి. దీనిని పొందినవాడు పరిశుద్ధాత్మను పొందును గాని అద్భుత శక్తి కాదు. పెంతెకొస్తు దినమున పేతురు "మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు" (అపొ.కా. 2:38) అని చెప్పెను.

అప్పటికింకను వాక్యము స్థిరపరచబడలేదు కనుక సూచక క్రియలు, మహత్ కార్యములు, అద్భుత కార్యములు జరిగించుటకు పరిశుద్ధాత్ముడు ఉండవలసి వచ్చినది (మార్కు 6:20). అయితే ఇప్పుడు వాక్యము స్థిరపరచబడినది కనుక పరిశుద్ధాత్మ అద్భుతశక్తిగాని, సూచక క్రియలు గాని అవసరము లేదు (హెబ్రీ 2:2). ఎందుచేత ననగా పరిశుద్ధాత్మవలన కలుగు ప్రవచనములు, భాషలు, అద్భుతములు నిలిచిపోయినవి (1 కొరింథి 13:8). [సమాప్తము]

—ఇసుకపట్ల ఇజ్రాయెల్, కాకినాడ.

---

# దేవునియందు విశ్వాసము

## ( *Faith in God* )

"విశ్వాసమనునది నిరీక్షింపబడువాటియొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు ఋజువునై యున్నది" అని హెబ్రీ పత్రికయొక్క గ్రంథకర్త చెప్పెను (హెబ్రీ 11:1). విశ్వాసమనగా నమ్మిక(**confidence, trust**),అంగీకారము(**acceptance**), విధేయత కలిగించునది యని చెప్పవచ్చును. ఈ పునాదిమీదనే ఒకడు క్రైస్తవునిగా మారును. ఈ విశ్వాసమువలననే ఒకడు క్రైస్తవునిగా కొనసాగును.

హెబ్రీ పత్రిక గ్రంథకర్త మరలా ఇట్లు వ్రాసెను: “విశ్వాసములేకుండ దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము; దేవునియొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెనుగదా” (హెబ్రీ 11 : 6). ఇచ్చట రెండు విషయములున్నట్లు గమనించుము మొదటిది ఆయన యున్నాడు, రెండవది ఆయన తన్ను వెదకువారికి ఫలము దయచేయును. ఇంతకు తక్కువగా నున్న యెడల ఒకని విశ్వాసమెట్లు అంగీకారమగును ?

మనచుట్టూ పరికించి, అందలి వస్తు సముదాయములను చూచి పరలోకమందు దేవుడున్నాడని నమ్మకుండ ఎట్లుండగలము ? ఆకాశములు, భూమి, జంతువులు, జీవరాసులు ఇవన్నియు సృష్టికర్తను ప్రకటించుచున్నవి. “ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి. అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచురపరచుచున్నది” యని దావీదు ప్రకటించెను (కీర్త 19 : 1). “దేవుడు లేడని బుద్ధిహీనులు తమ హృదయములో అనుకొందురు” (కీర్త 14:1).

## ఎవరియందు విశ్వాస ముంచాలి ?

దేవుడు ఉన్నాడని నమ్మినంతమాత్రమున సరిపోదు. యేసుక్రీస్తు ఆయన కుమారుడనికూడా మనము నమ్మవలెను. “మీ హృదయమును కలవరపడనియ్యకుడి; దేవునియందు విశ్వాసముంచుచున్నారు; నాయందును విశ్వాసముంచుడి” అని క్రీస్తు స్వయముగా చెప్పెను (యోహాను 14 : 1). ఈ ప్రకారము చెప్పు అనేక వాక్యములు కలవు. “దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను” (యోహాను 3 : 16). “అంతట యేసు బిగ్గరగా ఇట్లనెను—నాయందు విశ్వాస ముంచువాడు నాయందుకాదు, నన్ను పంపిన వానియందే విశ్వాస ముంచుచున్నాడు” (యోహాను 12:44).

క్రీస్తునందు నమ్మిక యుంచనివారి సంగతి యేమి ? లేఖనములు కూడా ఇట్టి వ్యక్తుల విషయమై చెప్పుచున్నవి. క్రీస్తు ఇట్లు చెప్పెను: "ఆయనయందు విశ్వాస ముంచువానికి తీర్పు తీర్చబడదు; విశ్వసింపనివాడు దేవుని అద్వితీయ కుమారుని నామమందు విశ్వాస ముంచలేదు గనుక వానికి ఇంతకు మునుపే తీర్పు తీర్చబడెను" (యోహాను 3:18). "కుమారుని యందు విశ్వాస ముంచువాడే నిత్య జీవముగలవాడు, కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు గాని దేవుని ఉగ్రత వానిమీద నిలిచియుండును" (యోహాను 3:36). "కాగా, మీ పాపములలోనే యుండి మీరు చనిపోవుదురని మీతో చెప్పితిని. నేను ఆయననని మీరు విశ్వసించని యెడల మీరు మీ పాపములలోనే యుండి చనిపోవుదురని వారితో చెప్పెను" (యోహాను 8 : 24).

పైన పేర్కొనిన వచనములలో, ప్రభువునందు నమ్మిక యుంచుటవలన కలుగు దీవెనలు మనకు తప్పక కనబడుచున్నవి. అంతేకాక ఆయనయందు విశ్వసించ నిరాకరించువారికి కలుగు శాపములు, కష్టములు, శిక్షలు కూడా కనబడుచున్నవి.

కాని ఎంతమట్టుకు మనము దేవునిని, క్రీస్తు దేవుని కుమారుడనియు నమ్మవలసి యున్నది ? మనము మన తలంపులలో అంగీకరించిన అది సరిపోవునా ? మన విశ్వాసమును చూపించవలెనని లేక రుజువు పర్చవలెనని దేవుని వాక్యము చెప్పుచున్నది. ఉదాహరణగా, క్రీస్తు ఇట్లు చెప్పెను: "నేను చెప్పిన మాటల ప్రకారము చేయక— ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచుట ఎందుకు ?" (లూకా 6:46). ఆయన మరల ఇట్లు చెప్పెను: "ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడు గాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును.

ఆ దినమందు అనేకులు నన్ను చూచి—ప్రభువా, ప్రభువా, మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్ళ గొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు. అప్పుడు నేను - మిమ్మును ఎన్నడును ఎరుగను; అక్రమము చేయువారలారా, నా యొద్దనుండి పొండని వారితో చెప్పుదును" (మత్తయి 7:21-23). వీరు విశ్వాసులు, అంతేకాదు వీరు మత బోధలో యుండిరి. కాని తప్పు ఎక్కడ యున్నది? వారు పరలోకపు తండ్రి చిత్తమును నెరవేర్చుటలేదు.

## విధేయత చూపాలి

మనము చేయవలెనని ఆయన చెప్పినంత మట్టుకు చేయువారముగా ప్రభువునందు నమ్మిక యుంచవలెను. ఇందుచేతనే విశ్వాసము ఒక్కటి మాత్రమే రక్షించలేదు. ఎందుకనగా అది మృతము. "ఆలాగే విశ్వాసము, క్రియలు లేనిదైతే అది ఒంటిగాయుండి మృతమైనదగును" అని యాకోబు 2:17లో చెప్పబడి యున్నది. "మనుష్యుడు విశ్వాస మూలమున మాత్రము కాక క్రియల మూలమున నీతిమంతుడని యెంచబడునని, మీరు దీనివలన గ్రహించితిరి" (యాకోబు 2:24). "ప్రాణములేని శరీరమేలాగు మృతమో ఆలాగే క్రియలులేని విశ్వాసము మృతము" (యాకోబు 2:26). ఈ యుద్రేకపూరితమైన మాటలతో యాకోబు రక్షించబడుటకు విశ్వాసము ఒక్కటి మాత్రమే గాక అంతకన్నా యెక్కువ కావలసి యున్నదని చూపించెను. అతడు ఒకటికన్న ఎక్కువ ఉదాహరణలను పేర్కొనెను.

విశ్వాసము ఒక్కటి మాత్రమే యని బోధించు కొందరు బోధకులు యోహాను 3:16ను వారి వాదనలకు ఉదాహరణగా పేర్కొనుచున్నారు. కాని విశ్వాసము మాత్రమే యను దాని విషయములో క్రీస్తు ఏమియు చెప్పలేదు. మనము దేవునియందు నమ్మిక యుంచిన మనము నశింపక నిత్యజీవము పొందుదుమని చెప్పెను. కాని ఒక

ప్రశ్న యేమనగా—దేవునిని, ఆయన వాక్యమును నిజముగా నమ్మిన వ్యక్తి ఏమి చేయును? అతడు ప్రభువును అంగీకరించును — అదియే ఇక్కడ జవాబు.

రోమా 5:1లో వ్రాయబడినట్లు విశ్వాస మూలమున మనము నీతిమంతులముగా తీర్చబడితిమి. కాని ఒక్క విశ్వాసము వలన మాత్రమే కాదు. "మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడి యున్నారు" (ఎఫెసీ 2:8). అంతేకాని విశ్వాసముద్వారా మాత్రమే కాదు. మారుమనస్సు, బాప్తిస్మము, క్రైస్తవ జీవితము లేకుండా ఒకడు రక్షించబడునని ఎవరును వాదించరు కాని విశ్వాసము మాత్రమే యను వారు అట్టివారుగ పరిగణింపబడుదురు. ఇచట సమస్య యంతయు విశ్వాసము యొక్క అర్థముమీదనే యున్నది. బైబిలు బోధించునది జీవముకల్గి, కదలుచుండెడి, పనిచేయుచుండెడి విధేయత కల్గిన విశ్వాసము. ఇట్టి విశ్వాసమును పక్షవాయువుగల రోగిని ఆయన యెదుటకు తెచ్చినప్పుడు యేసు చూచినట్లు చదివితిమి (మత్త 9:2). మన మాటలను కాదుగాని క్రియాపూర్వకమైన విశ్వాసమును చూడవలెనని ప్రభువు కోరుచున్నాడు. మన చేతలద్వారా, ఆయన ఆజ్ఞల యెడల మన విధేయత ద్వారా మనము నిరూపించి రుజువు చేయవలెనని ఆయన కోరుచున్నాడు. లేని యెడల మన విశ్వాసము మృతమే, వ్యర్థమే.

విశ్వాసము క్రీస్తు సువార్త యొక్క ఆజ్ఞలలో ఒకటి. ఇది దేవుని వాక్యమును వినుటద్వారా కల్గును (రోమా 10:17). ఇది ఒకనిని తన పాపముల నిమిత్తము పశ్చాత్తాప పడునట్లు చేయును. క్రీస్తు దేవుని కుమారుడని ఒప్పుకొని పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందునట్లు చేయును—ఇవి యన్నియు రాబోవు పాఠములలో చూచెదము. విశ్వాసము లేనిదే ఈ యాజ్ఞలకు లోబడుట యుండదు. స్వేచ్ఛ

మైన విశ్వాసము విధేయతను కలుగజేయును. ఇది ప్రభువు యొక్క ఆజ్ఞలను ప్రశ్నించదు కాని వాటిని నెరవేర్చును. అది బోధలను తృణీకరించక వాటిని పాటించును.

"నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధింపబడును" అని క్రీస్తు చెప్పెను (మార్కు 16:16). ఒకనికి నమ్మిక లేని యెడల అతడు ప్రభువుకు విధేయుడు కాడనుట సహజమే. ఒకడు నమ్మిన యెడల అతడు క్రీస్తును అంగీకరించును, బాప్తిస్మము పొందును. ఇది చాలా సామాన్యమైనది కదా. అపొస్తలుల కార్యములలోని అన్ని మత మార్పులలోను బోధించుటకు ఒక బోధకుడు, ఒక పాపియు నున్నారు. కావున ఒకడు విని, సువార్తను నమ్మి, తన పాపములకై పశ్చాత్తాపపడి, క్రీస్తును ఒప్పుకొని, పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందును. ఏమి వాటిల్లును? ఒక సారి ఒక వ్యక్తి సువార్తను విని దానిని నమ్ము స్థితికి వచ్చిన యెడల మిగతా వాటి విషయమై సమస్య లేదు. ఎందుకనగా ప్రభువుయొక్క ఆజ్ఞలు పాటించుటకు సిద్ధపడి యున్నాడు. ఈ మార్పు అంతా ఒకడు నమ్మెనా లేదా అను దానిపై ఆధారపడి యున్నది.

అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయములో నమ్మిక లేని యొక గుంపును గురించి చదువుదము. వారిలో కొందరికి క్రీస్తును సిలువ వేయుటలో పాత్ర యున్నది. వారికి పేతురు, అపొస్తలులు సువార్తను బోధించిరి. క్రీస్తు ఎట్లు నిజముగా దేవుని కుమారుడో వారికి చూపించిరి. వారిని ఒప్పించినపుడు ఉత్పన్నమైన ప్రశ్న : "మేమేమి చేతుము"? అనునది (అ.కా. 2:37). అనగా వారు విశ్వసించి కార్యాచరణలోనికి దిగుటకు సిద్ధపడిరి — సుమారు మూడువేల మంది రక్షింపబడిరి (అ.కా. 2:41). సమరయలో ఫిలిప్పు సువార్త ప్రకటించినపుడు అనేకమంది నమ్మి బాప్తిస్మము పొందినట్లు వ్రాయ

బడెను (అ.కా. 8:12). ఫిలిప్పు నపుంసకునికి క్రీస్తును బోధించినపుడు, అతడు ఏమి చేయవలెనో అడిగి తెలుసుకొని, అట్లు చేసి, సంతోషించుచూ, వెడలినట్లు వ్రాయబడెను (అ.కా. 8:26-39). అ.కా. 16లో పౌలు, సీలలు చెరసాల నాయకునికి రక్షించబడుటకు విశ్వసించవలెనని చెప్పిన యుదంతము కలదు. కాని అతడు ఒక అవిశ్వాసి. కావున వారు అతనికి అతని యింటివారికి దేవుని వాక్యమును వారు నమ్మునట్లు బోధించిరి—దాని ఫలితముగా చెరసాల నాయకుడు వారి గాయములు కడిగి తన మారుమనస్సును చూపించి అతడును, అతని యింటివారును బాప్తిస్మము పొందినట్లు వ్రాయబడెను (అ. కా. 16:30-33). మిగతా మత మార్పులలోకూడా ఈ విధముగనే యున్నవి.

ఆఖరుగా, విశ్వాసము ఒక్కటే యని లేఖనములు చెప్పుచున్నవి (ఎఫెసీ 4:5). బైబిలు ఒకటే, దానిని అందరు అంగీకరించి, నమ్మిన యెడల మనకు అట్టి విశ్వాసము కలిగి ప్రభువును అంగీకరించి ఆయన యెడల నమ్మకముగా యుందుము. — జె. సి. ఛోట్

---

## ద్రాక్షావల్లి మరియు తీగెలు

(గత సంచిక తరువాయి)

### 4. ఫలించాలంటే క్రీస్తులో యుండాలి.

ఒకడు ఫలములు ఫలించాలంటే క్రీస్తుతో ప్రాముఖ్యమైన సంబంధము కలిగియుండాలి. తీగె యొక్క ఫలించుశక్తి ద్రాక్షావల్లితో దానికి గల సజీవ సంబంధముపై ఆధారపడి యుంటాది. అందు వలన, "నాలో ఫలింపని ప్రతి తీగెను ఆయన తీసిపారవేయును; ఫలించు ప్రతి తీగె మరి ఎక్కువగా ఫలింపవలెనని దానిలోని పనికిరాని తీగె లన్ను తీసివేయును" అని క్రీస్తు చెప్పాడు. మరల, "నాకు వేరుగా ఉండి

వారేమియు చేయలేరు" అని ఆయన చెప్పాడు. మనం ధ్యానించుచున్న వాక్యభాగములో క్రీస్తు "నాలో" యను మాటను ఆరుసార్లు వినియోగించాడు. మానవులు క్రీస్తులో యున్నపుడే దేవుని కొరకు ఫలములను ఫలిస్తారు. ఒకడు నైతికంగా ఎంతటి పవిత్రుడైనను, క్రీస్తు నుండి వేరై రక్షణ పొందలేడు.

క్రీస్తులో ఏకము కాక ముందు కొర్నేలి నైతికంగా మంచి వాడే గాని అతడు రక్షింపబడలేదు (అపొ.కా. 10 : 1-3; 11 : 14). రక్షణ క్రీస్తులో యున్నది గనుక క్రీస్తుకు వెలుపల ఆత్మీయ జీవము లేదు (2 తిమో 2:10). "మరి ఎవని వలనను రక్షణ కలుగదు" అని పేతురు చెప్పాడు (అపొ.కా. 4 : 12). కుమారునిలో జీవమున్నది (1 యోహాను 5:11, 12). "నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాడు" అని క్రీస్తు చెప్పాడు (యోహా 14:6).

క్రైస్తవులు కానివారు క్రీస్తుకు వెలుపల యుండి క్షేమముగానే యున్నామనుకొనుచు మోసపోవుచున్నారు. ద్రాక్షావల్లినుండి వేరై తీగె ఫలములు ఫలించలేదు. క్రీస్తుతో సత్సంబంధము కలిగిన వారే ఫలములు ఫలించగలరు. అట్లయితే ఒకడు క్రీస్తులోనికెట్లు ప్రవేశిస్తాడు? పౌలు దీనికి జవాబిచ్చుచున్నాడు: "క్రీస్తు యేసు లోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు లేపబడెనో ఆలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడచుకొనునట్లు మనము బాప్తి స్మమువలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడ పాతి పెట్టబడితిమి" (రోమా 6:3, 4). మరల, "క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు" (గల 3 : 27).

పై వచనములను బట్టి ఒకడు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందే వరకు యోగ్యమైన ఫలములు ఫలించలేడని గ్రాహ్యమగుచున్నది. ఒకడు క్రీస్తులో అయినా ఉంటాడు, లేదా ఆయనకు వెలుపల యుంటాడు. మానవులను క్రీస్తులోనికి తెచ్చుటకు బాప్తిస్మము దేవుడు నిర్ణయించిన మార్గము.

క్రీస్తులో యుండుట అనగా ఆయన సంఘములో యుండుట యని బైబిలు బోధించుచున్నది. క్రీస్తు సంఘమను శరీరమునకు శిరస్సై యున్నాడని పౌలు చెప్పాడు (కొల 1:18). సంఘము ఆయన శరీరము (ఎఫె 1 : 23). గనుక క్రీస్తులో యుండుట అనగా ఆయన శరీరమైన సంఘములో యుండుట. ఒకడు క్రీస్తులోనికి బాప్తిస్మము పొంది నప్పుడు అతడు గత పాపములనుండి రక్షింపబడి ప్రభువుచే సంఘ ముతో చేర్చబడినవాడు (అపొ. కా. 2 : 47). ఒకడు క్రీస్తులోను ఆయన సంఘములోను యున్నాడనుటలో అతడొక డినామినేషన్లో యున్నాడనుట కాదు. మన ప్రభువుయొక్క సంఘము ఒక డినామి నేషన్‌గాని లేదా అన్ని డినామినేషన్ల మొత్తముగాని కాదు. అది రక్షింపబడిన దేవుని కుటుంబము.

క్రీస్తులో యుండుట అనగా ఆయన సంఘములో యుండుటతో సమానము గనుకను, ఫలించాలంటే ఒకడు క్రీస్తులో యుండాలి గనుకను, క్రీస్తు సంఘములో లేనివాడు దేవుని మహిమ కొరకు ఫల ములం ఫలించలేడు (ఎఫెసీ 3 : 21).

## 5. ఫలిస్తూ యుండాలంటే క్రీస్తులో నిలిచి యుండాలి

జీవము కొరకు, ఫలించుట కొరకు శిష్యుడు క్రీస్తులో నిలిచి యుండాలి. నా యందు మీరును, మీరు నా యందును నిలిచి యుండాలని క్రీస్తు చెప్పాడు. క్రీస్తులోనికి ప్రవేశించుట మాత్రము

కాదు గాని ఆయనలో నిలిచి యుండాలి కూడా. "ఎవడు నా యందు నిలిచి యుండునో నేను ఎవనియందు నిలిచి యుందునో వాడు బహుగా ఫలించును". ఆయనలో నిలిచి యుండకపోతే, ఫలహీనత పారవేయ బడుట సంభవించును. "నాలో ఫలింపని ప్రతి తీగెను ఆయన తీసి పారవేయును" (యోహా 15:2).

తీగెయొక్క ప్రయోజనం ఫలించుట: ఫలింపని తీగె నరికి వేయబడును. తీగెకును ద్రాక్షావల్లికిని యున్న సంబంధమే క్రీస్తుకును క్రైస్తవునికి యున్నందున, క్రీస్తు నందున్నవాడు ఫలించని యెడల అతడు పారవేయబడును. "ఎవడైనను నా యందు నిలిచి యుండని యెడల వాడు తీగెవలె బయట పారవేయబడి యెండిపోవును, మను ష్యులు అట్టివాటిని పోగుచేసి అగ్నిలో పారవేతురు, అవి కాలిపోవును". గనుక ద్రాక్షావల్లిలో యున్న తీగె క్రైస్తవుడు. అయితే ఫలింపని తీగె పారవేయబడును. ఫలింపని క్రైస్తవుడు క్రీస్తునుండి వేరు చేయ బడును. ఫలింపని తీగె బయట పారవేయబడి యెండిపోవును. ఒకప్పుడు జీవమున్న తీగయే యెండిపోగలదు.

ఫలింపని తీగెలు ఎట్లు పారవేయబడి, ఎండిపోయి కాల్చబడునో, అట్లే క్రీస్తు నుండి వేరుచేయబడిన వారి గతి యుండును. కాలాంత మందు క్రీస్తు "తన దూతలను పంపును; వారాయన రాజ్యములో నుండి ఆటంకములగు సకలమైన వాటిని దుర్నీతిపరులను సమకూర్చి అగ్నిగుండములో పడవేయుదురు. అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుట యును ఉండును" (మత్త 13 : 41, 42).

మారుమనస్సు పొంది, దేవుని బిడ్డయైనవాడు నిత్యము నాశనము కావచ్చునని దీనియర్థము. క్రైస్తవుడైనవాడు పతనముకాలేడని వాదించేవారు, అతడెన్నడు ద్రాక్షావల్లిలో లేడని అంగీకరించాలి. క్రైస్తవులు క్రీస్తులో నిలిచియుండాలని బోధించునిమిత్తము పౌలు

ఇశ్రాయేలీయులనుండి మంచి పాఠాన్ని ఉపదేశించాడు. "దేవుడు స్వాభావికమైన కొమ్మలను విడిచిపెట్టని యెడల, నిన్నును విడిచి పెట్టడు. కాబట్టి దేవుని అనుగ్రహమును, కాఠిన్యమును అనగా పడి పోయిన వారిమీద కాఠిన్యమును, నీవు అనుగ్రహపాత్రుడవై నిలిచి యున్న యెడల నీ మీద ఉన్న దేవుని అనుగ్రహము చూడుము; అట్లు నిలువని యెడల నీవును నరికివేయబడుదువు" (రోమా 11:21,22). (సశేషము)

—పెర్రి బి. కోతమ్

---

## క్రైస్తవ సైనికుని యుద్ధోపకరణములు

(ఎఫెసీ 6:10-19 చదువుము.)

ప్రతి క్రైస్తవుడు క్రీస్తు యేసుయొక్క సైనికుడై యున్నాడు. క్రీస్తు యేసు మన ప్రధాన సైన్యాధిపతి. సైతానుని రాజ్యమును కూల్చే యుద్ధములో క్రీస్తు యేసుతో కలసి సాతానుతో పోరాడు వాడై యున్నాడు. ఎఫెసీ 6:10-18లో పౌలు ఈలాగు వివరించెను:

"తుదకు ప్రభువుయొక్క మహాశక్తిని బట్టి ఆయనయందు బల వంతులై యుండుడి. మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి. ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు గాని ప్రధానుల తోను, అధికారులతోను, ప్రస్తుత అంధకార సంబంధులగు లోక నాథులతోను, ఆకాశమండల మందున్న దురాత్మల సమూహముల తోను పోరాడుచున్నాము. అందుచేతను మీరు ఆపద్దినమందు వారిని ఎదిరించుటకును సమస్తము నెరవేర్చినవారై నిలువబడుటకును శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి."

క్రైస్తవ సైనికుడు ఎవరితో యుద్ధము చేయుచున్నాడో పౌలు పై వచనములలో వివరించి యున్నాడు. మరియు 2 కొరింథి 10:3-4లో మేము శరీరధారులమై నడుచుకొనుచున్నను శరీర ప్రకారము యుద్ధము చేయము. మా యుద్ధోపకరణములు శరీర సంబంధమైనవి కావు గాని దేవుని యెదుట దుర్గములను పడద్రోయజాలిన బలము కలవై యున్నవి యని అతడు చెప్పాడు. కావున ప్రతి క్రైస్తవ సైనికుడు సాతానుతో చేయు ఈ యుద్ధములో దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొని యుద్ధము చేయవలెను.

ఈ సర్వాంగ కవచములో మొదటిది సత్యమను దట్టి: **(Belt of Truth)** సైనికుని దట్టి వాని దుస్తులన్నిటిని గట్టిగా పట్టి ఉంచును, అతడు తిన్నగ నిలుచునట్లు సహాయపడును. అదే విధముగా క్రైస్తవ సైనికునికి సత్యమను దట్టి తన నిజ జీవితమును స్థిరముగా ఉండునట్లు చూచును. సత్యమనగా ఏమిటి? **What is truth? Truth is statement of things as they are. Truth is reality, reality revealed in God. God is truth.** 2 Samuel 7:28: **Thou art God and thy words are truth.** నీవు దేవుడవు గనుక నీ మాట సత్యము (యోహాను 17:17). సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము-నీ వాక్యమే సత్యము (యోహాను 14:6). యేసు-నేనే మార్గమును, సత్యమును, జీవమునై యున్నాను (1 యోహాను 5:20). మనము దేవుని కుమారుడైన యేసుక్రీస్తు నందున్న వారమై సత్యవంతుని యందున్నాము. క్రీస్తు నందున్నవాడు క్రైస్తవుడు.

క్రైస్తవుని యందు క్రీస్తు ఉండవలెను. అందువలన క్రైస్తవ సైనికుడు క్రీస్తు నందున్నాడు అనగా సత్యవంతుని యందున్నాడు. క్రైస్తవుడు సత్యవంతుడైన క్రీస్తును ధరించుకొన్నాడు - సత్యమను దట్టి కట్టుకున్నాడు. యోబు యదార్థ వర్తనుడు. (యోబు 1:1).

సాతాను యోబును శోధించెను గాని యోబు సత్యమను దట్టి కట్టుకొని యుండెను. యదార్థత విడిచిపెట్టలేదు. యోబు భార్యలో సాతాను ప్రవేశించి నీవు యింకను యదార్థతను వదలక, యుందువా ? దేవుని దూషించి మరణము కమ్మనెను. యోబు సాతానును జయించెను. (2:9)

సాతానును జయించుటకు ప్రతి క్రైస్తవుడు యదార్థ వర్తనుడై యుండవలెను. సాతాను అబద్ధికుడు, అబద్ధమునకు జనకుడు, అబద్ధము లాడువాడు సాతానుకు లొంగిపోవును. సాతాను అనేకులను అబద్ధమాడునట్లు చేసి వారిని జయించును. ప్రతి క్రైస్తవ సైనికుడు సత్యమను దట్టిని కట్టుకొని స్థిరముగా నిలిచి అపవాదిని ఎదిరించి జయించవలెను.

రెండవది :- నీతియను మైమరువు (**Breastplate of righteousness**) : క్రైస్తవుడు యేసుక్రీస్తు నందున్నాడు. యేసుక్రీస్తు నీతిమంతుడు - క్రైస్తవ సైనికుడు యేసుక్రీస్తు నీతిని ధరించుకొన్నవాడు. నీతి సైనికుని మైమరవు వంటిది (1 కొరి 1:30, 31).

రోమా 8 : 33 దేవునిచేత ఏర్పరచబడిన వారి మీద నేరము మోపువాడెవడు? నీతిమంతులుగా తీర్చువాడు దేవుడే. జెకర్యా 3:1-5. సాతాను ప్రధాన యాజకుడైన యెహోషువ మీద నేరము మోపుట యెహోషువా మలిన వస్త్రములు ధరించినవాడై దూత సముఖములో నిలువబడియుండగా దూత దగ్గర నిలిచియున్న వారిని పిలిచి ఇతని మైల బట్టలు తీసివేయుడని ఆజ్ఞాపించి నేను నీ దోషమును పరిహరించి ప్రశస్తమైన వస్త్రములతో నిన్ను అలంకరించుచున్నానని సెలవిచ్చెను. ప్రకటన 7:13. తెల్లని వస్త్రములు ధరించుకొన్న వీరెవరు ? గొఱ్ఱెపిల్ల రక్తములో తమ వస్త్రములు ఉతుకుకొని వాటిని తెలుపుచేసికొనిన వారు. క్రైస్తవయోధుడు ఈ నీతి అనే మైమరువును ధరించుకొనవలెను. ఎవ

నిలో నీతి జీవితముండునో సాతాను వానిని నాశనము చేయలేదు అయితే సాతానును అతడు జయించును. నీతి జీవితము సాతానును జయించు సాధనము.

మూడవది: సిద్ధమనస్సను జోడు: ప్రతి సైనికునికి బలమైన జోడు ఉండును. అతడు నడచుటకును పరుగెత్తునపుడును పాదములకు ఎంతో రక్షణ ఉండును. ముండ్ల మీద నడచినపుడుగాని రాళ్ళపై పరుగెత్తునపుడుగాని పాదములకు అపాయము కలుగదు. ప్రతి క్రైస్తవ సైనికుడు పాదములకు సమాధాన సువార్తవలనైన సిద్ధమనస్సు అను జోడును తొడుగుకొని నిలువబడవలెను. క్రైస్తవ సైనికుడు సువార్తను ప్రకటించువాడు. పౌలు రోమా 1:16లో సువార్తనుగూర్చి నేను సిగ్గుపడువాడనుకాను ఏలయనగా నమ్ము ప్రతివానికి రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియైయున్నది అని చెప్పెను. పాపిని రక్షించుటకు ఇది దేవుని శక్తి - సువార్త శక్తి గలది. క్రీస్తు నీ పాపములకొరకు చనిపోయెను. అలాగుననే నీవు నీ పాపముల కొరకు చనిపోవలెను. క్రీస్తు నీ పాపముల కొరకు చనిపోయి పాతిపెట్టబడెను. అలాగే నీవును నీ పాపము కొరకు చనిపోయి బాప్తిస్మమందు క్రీస్తుతో కూడ పాతిపెట్టబడవలెను. క్రీస్తు పునరుత్థానుడై మూడవ దినమున తిరిగి లేచెను. అలాగే క్రీస్తుతో పాతిపెట్టబడిన నీవు నీళ్ల సమాధిలో నుండి నూతన జీవితము జీవించుటకు లేపబడవలెను (1 కొరి 15 : 1-4). క్రీస్తు మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడని ఆజ్ఞాపించెను (మార్కు 16 : 15). సువార్త ప్రకటనయను వెర్రితనముచేత నమ్మువారిని రక్షించుట దేవుని దయాపూర్వక సంకల్పమాయెను (1 కొరి 1:21). సువార్త ప్రకటించనిచో లోకము నశించును. సాతానుకు సువార్త ప్రకటన అంటే ఇష్టములేదు. సువార్త ప్రకాశము వారికి ప్రకాశింపకుండు నిమిత్తము ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసులైన వారి మనోనేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను (2 కొరి 4 : 3). సువార్త ప్రకటించువారి

పాదములెంతో సుందరమైనవి-అని వ్రాయబడియున్నది (రోమా 10 : 15). దేవుని యెదుట యోగ్యునిగాను సిగ్గు పడనక్కరలేని పనివానిగాను సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనబరచుకొనుటకు జాగ్రత్తపడుము (2 తిమో 2 : 15). ప్రతి క్రైస్తవ యోధుడు సువార్తను ప్రకటించుట ద్వారా సాతానుని రాజ్యమును కూల్చగలడు. సువార్త అను ఈజోడును తొడుగుకొని నిలువబడవలెను.

నాల్గవది :- 6 : 16. ఇవన్నియుగాక విశ్వాసమను డాలు పట్టుకొనుడి-దీనితో మీరు దుష్టుని అగ్ని బాణములన్నిటిని ఆర్పుటకు శక్తిమంతులగుదురు. **Shield of Faith - entire Man's Body Protection.** ప్రతి సైనికుడు పూర్వకాలపు యుద్ధములో శత్రువుని బాణముల నుండి తప్పించుకొనుటకు డాలును పట్టుకొని కాపాడుకొనే వాడు. అయితే క్రైస్తవ సైనికుడు విశ్వాసము అనే డాలును పట్టుకొని ఉపయోగించుకొని దుష్టుని అగ్నిబాణములనుండి కాపాడుకొనవలెను. దేవుని మాట నమ్ముట. హెబ్రీ 11 : 6. విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము. బైబిలులోని దేవుని మాటలన్నియు మనము గైకొనదగినవి. అందలి వాగ్దానములు మనము స్వతంత్రించుకొనగలము, అందలి దీవెనలు మన కందుబాటులో నున్నవి. బైబిలులోని వాగ్దానములు సత్యమని మనము నమ్మవలెను-నమ్ముట నీవలనైతే నమ్మువానికి సమస్తము సాధ్యము. హెబ్రీ 11వ అధ్యాయములో విశ్వాసులయొక్క చరిత్ర గలదు. విశ్వాసవీరులు దేవుని నమ్మి చేసిన కార్యములు మనము చూడగలము. షద్రకు - మేషాకు - అబెద్నెగో - దానియేలులు విశ్వాసము ద్వారా దుష్టుని అగ్నిబాణములను ఎదుర్కొనిరి. అగ్నిబలములను చల్లార్చిరి, సింహము నోళ్లను మూయించిరి, సాతానుని జయించిరి. (సశేషం)

— P. ప్రకాశము, హైదరాబాదు.

# రేడియో శ్రీలంక ద్వారా క్రీస్తు సంఘముల సువార్త ప్రసారములు.

**తెలుగు — SATYA VANI**

ప్రతి ఆది, మంగళ, గురు, శుక్ర, శనివారాల్లో
మధ్యాహ్నం 2-30 ని॥లకు

**ఇంగ్లీషు — THE VOICE OF TRUTH**

| | |
|---|---|
| సోమవారము | 9-00 to 9-15 p.m. |
| బుధవారము | 9-30 to 9-45 a.m. |

**హిందీ — SATYA SUSAMACHAR**

| | |
|---|---|
| మంగళవారము<br>గురువారము<br>శుక్రవారము | 9-00 to 9-15 p.m. |
| ఆదివారము | 1-30 to 1-45 p.m. |

**తమిళం — SATYA VAZHI**

| | |
|---|---|
| మంగళవారము | 5-30 to 5-45 p.m. |
| గురువారము<br>శుక్రవారము | 6-45 to 7-00 p.m. |

**మలయాళం — THE VOICE OF TRUTH**

| | |
|---|---|
| మంగళవారము<br>శుక్రవారము | 3-45 to 4-00 p.m. |

ఈ కార్యక్రమములను అందరు వినండి. అందరికి విన్పించండి.

తెలుగు, ఇంగ్లీషు భాషలలో లభ్యమగు ఉచిత బైబిలు కరస్పాండెన్సు కోర్సులలో చేరి ఒక క్రొత్త నిబంధనను ఉచితంగా పొందండి. ఈ రోజే మాకు వ్రాయండి :

## మీకొక మంచి అవకాశము

మావద్ద వివిధ రకములైన మంచి పుస్తకములు లభించుచున్నవి. మీరు పోస్టేజీకి 15/- రూ॥లు మాత్రము పంపించిన యెడల మేము 25 పుస్తకములు, రెండు సంవత్సరముల పాటు సత్యవాక్కు మాసపత్రిక మీకు పంపించెదము. త్వరపడండి. ఈరోజే ఈ దిగువ చిరునామాకు M. O. చేయండి :

**SATYA VANI**
P. O. Box. 80, KAKINADA
A. P. 533 001.


Regd. No. H/KD—45/KD.H.G.

*From*
SATYA WAKKU
P.O. Box. 80
KAKINADA-533 001

No.

To

..............................................
..............................................
..............................................
..............................................